

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి 10 సంచిక 228 మంగళవారం మే 05, 2026 పేజీలు: 04 వెల.రూ. 1/-


# మోదీ నాయకత్వంపై విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం

ఎన్డీయే మరింత బలపడిందని ఈ ఫలితాలు చాటి చెబుతున్నాయన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్డీయే విజేతలు, అంకితభావంతో పని చేసిన కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.



పశ్చిమబెంగాల్, అస్సాంలో ఎన్డీయే కూటమి విజయం దిశగా దూసుకెళ్తుందోంది. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ప్రధాని మోదీ నాయకత్వంపై విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు.

## ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవు



ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. అనంతరం ప్రసంగించారు."పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారు. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది.

## రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లే



తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు.

## ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌తో కలిసొచ్చేది ఎవరు?



## కేరళలో కాంగ్రెస్ విజయం వెనక రేవంత్‌రెడ్డి వ్యూహాలు:



## కేరళలో విజయం.. తెలంగాణ కాంగ్రెస్‌కు మరింత బలం




**ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు**

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించిందన్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు

## పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే గొప్ప విజయం.. విజయ్‌పై పవన్ కల్యాణ్

నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాల్లో మరోసారి ఓటర్ల చైతన్యం స్పష్టంగా కనిపించిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పాలన నచ్చితే మళ్లీ మళ్లీ గెలిపిస్తారని.. నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనడానికి ఈ ఫలితాలే చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు.





## మమతా బెనర్జీకి షాక్.. భవానీపుర్‌లో ఓటమి

పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీకి షాక్! ఆమె పోటీ చేసిన భవానీపుర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక బెంగాల్‌లో భాజపా 200కుపైగా సీట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకోగా.. తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటి వరకూ కేవలం 72 స్థానాల్లోనే విజయం సాధించింది.

## 'టీవీకే అద్భుత ప్రదర్శన'.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్



కేరళ ఓటర్లు నిర్ణయాత్మక తీర్పు అందించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను ఇంతకుముందు చెప్పినట్లుగా.. కేరళలో ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని.. ఇప్పుడు, ఆ రెండింటినీ సద్వినియోగం చేసుకునే యూడీఎఫ్ ప్రభుత్వం ఏర్పడనుందని తెలిపారు. త్వరలోనే కేరళకు వెళ్తానని 'ఎక్స్' వేదికగా చెప్పారు.తమిళనాడు ఫలితాల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్ చేసి అభినందించారు. "టీవీకే అద్భుతమైన ఫలితం సాధించింది. పెరుగుతోన్న యువస్వరం ప్రాధాన్యాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది.

## దేశానికి మోదీ విజన్.. ఏపీకి చంద్రబాబు విజన్



డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ప్రగతి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తాజా ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనమన్నారు. సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠ ప్రపంచ స్థాయిలో మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. దేశానికి మోదీ విజన్.. రాష్ట్రానికి చంద్రబాబు విజన్ సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు.

# ప్రజలే తమ ఆస్థులను, ప్రాణాలను కాపాడుకోవాలి- కెటిఆర్

- కాంగెస్ ప్రభుత్వం పూర్తిగా శాంతిభద్రతల అంశంలో విఫలం
- సొంతగా సెక్యూరిటీని పెట్టు కోవాలి... గస్తీ బృందాలుగా ఏర్పడ కాపాడుకోవాలి
- రాష్ట్రంలో దిగజారుతున్న శాంతిభద్రతల పైన తీవ్ర ఆందోళన
- కరీంనగర్ దోపీడి దొంగలను పట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- రేవంత్ రెడ్డి గతంలో చెర్లపల్లి జైలులో ఉన్నప్పుడు అక్కడ తనకు కలిసిన దొంగలకి బ్యాచ్‌మేట్లకి ఏమైనా ప్రత్యేకంగా స్వతంత్రం ఇచ్చి ఈ దారి దోపిడీలకు చేపిస్తున్నాడన్న అనుమానం వ్యక్తం చేసిన కెటిఅర్
- బండి సంజయ్ పైన విమర్శలు కురిపించిన కెటిఅర్

కాంగ్రెస్ ప్రభుత్వానికి శాంతిభద్రతలను కాపాడే శక్తి పూర్తిగా కోల్పోయిందని.... ప్రజలే తమ రక్షణకు బాధ్యత చేతుల్లోకి తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడి వారక్కడ ప్రభుత్వం పైన నమ్మకం ఉంచి తర్వాత ఇబ్బంది పడడం కంటే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రైవేట్ సెక్యూరిటీని పెట్టుకోవాలని గ్రామాల్లోని పట్టణాల్లోని యువత ప్రజలు గస్తీ గస్తీ పెట్టుకోవాలని అంతటి దారుణమైన పరిస్థితి దాపురించిందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో దిగజారుతున్న శాంతిభద్రతల పైన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే హోం శాఖ మంత్రిగా కూడా ఉన్నారని అయితే పట్టపగలు ఉదయమే తుపాకులు చేతపట్టి కాల్పులు జరిపి మరి దోపిడీలకు తెగబడుతుంటే రేవంత్ రెడ్డి కళ్లు మూసుకొని కూర్చున్నారన్నారు. రేవంత్ రెడ్డి గతంలో చెర్లపల్లి జైలులో ఉన్నప్పుడు అక్కడ తనకు కలిసిన దొంగలకి బ్యాచ్‌మేట్లకి ఏమైనా ప్రత్యేకంగా స్వతంత్రం ఇచ్చి ఈ దారి దోపిడీలకు చేపిస్తున్నాడన్న అనుమానం వస్తుందని కేటీఆర్ అన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన దాచుకో దోచుకో స్కీంలో భాగంగా ఇలాంటి దారి దోపిడీ దొంగలను మంత్రులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో పాటు కలుపుకున్నారా అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

కానీ గత ప్రభుత్వం చేసిన మంచి పనులన్నింటినీ పక్కనపెట్టి పనికిరాకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చివరికి శాంతిభద్రతల అంశంలో కూడా పోలీస్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పోలీసులను శాంతిభద్రతల సమస్య పైన దృష్టి సారించకుండా కేవలం రాజకీయ వేధింపులకే పోలీస్ యంత్రాంగాన్ని వాడుతున్నారని అందుకే రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా రోజురోజుకి దిగజారిపోతున్నాయన్నారు. కేవలం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వాళ్లను పట్టుకోవడం, ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా అడ్డుకోవడం, తన సొంత వ్యాపారాల కోసం అడ్డగోలుగా బెదిరింపులకు కొంతమంది అధికారులను వాడుకోవడం వంటి కార్యక్రమాలకే బిజీగా ఉంచడం వల్ల శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని కేటీఆర్ అన్నారు. ఒక ప్రైవేట్ ఆర్మీ మాదిరిగా కేవలం రాజకీయాలకు పోలీస్ వ్యవస్థను వాడుకోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ఇంత దారుణంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారుతున్నా ప్రజల్లో మనోధైర్యం నింపడానికి ఎలాంటి కార్యక్రమాలు గాని కనీసం చివరికి ప్రభుత్వం నుంచి ఒక ప్రకటన గాని చేసిన పాపాన ముఖ్యమంత్రి పోలేదన్నారు.నిన్న కరీంనగరలో జరిగిన దోపీడీ ఘటన భాదితులకు భరోసా కల్పించేందుకు వెంకటాద్రి, రేనే ఆస్పత్రిలో, అపోలో లొ చికిత్స పొందుతున్న పి యం జె బాధితులను స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలార్ తో కలసి పరామర్శిన బి అర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి అర్, తర్వతా పి యం జె జ్యువలర్స్ ను పరిశీలించారు. రాష్ట్రంలో ఒకప్పటి బీహార్ మాదిరి పరిస్థితులు దాపురిస్తున్నాయన్నారు. ఈరోజు నిన్న దుండగుల దాడిలో గాయపడిన కుటుంబ సభ్యులను వ్యక్తులను కలిసినప్పుడు వారు తీవ్రమైన భయాందోళనలో ఉన్నారన్నారు. ఈరోజు మాకు జరిగింది రేపు మిగిలిన వాళ్లకు జరగదు అనే గ్యారెంటీ ఏమిటి అని వారు ప్రశ్నించిన విషయాన్ని కేటీఆర్ తెలియజేశారు. ఇంత జరిగి ఒకటిన్నర రోజులు గడుస్తున్న రెండు రోజులు అయినా కనీసం ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు అన్నారు. మాస్కులు పెట్టుకోకుండా తుపాకులు చేతుల పట్టుకొని దోపిడీలకు గురిచేసిన వారిని పట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు.ఒకప్పుడు కేసీఆర్ సిసి కెమెరాలను పెట్టి పర్యవేక్షణ చేయిస్తుంటే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అవే సిసి కెమెరాలను హ్యాకర్లతోని హ్యాక్ చేయించి రాజకీయ నాయకుల పైన ప్రతిపక్షాల పైన నిఘా కోసం వాడుతున్నాయన్నారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలకు అత్యంత అధిక ప్రాధాన్యత ఇచ్చామని కేటీఆర్ అన్నారు. అందులో భాగంగానే పోలీస్ శాఖకు అధునాతన వాహనాలతో పాటు అనేక సౌకర్యాలు కల్పించి అద్భుతమైన తీరుగా లా అండ్ ఆర్డర్‌ని (ఝుఙ ఖఅఏ శీఱఎవతీ) శాంతిభద్రతలను కట్టుదిట్టం చేశామని తెలిపారు. ముఖ్యంగా సిసి కెమెరాలను ప్రభుత్వమే స్వయంగా ఏర్పాటు చేయడంతో పాటు కమ్యూనిటీ భాగస్వామ్యంతో అనేక సిసి కెమెరాలను ఏర్పాటు చేయించిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కరీంనగర్ పట్టణాన్ని ఒక సేఫ్ (ఝుటవ) అండ్ సెక్యూర్డ్ సిటీగా (ూవఛఖతీవఐ ఎఛఎ) తయారు చేసేందుకు గంగుల కమలాకర్ గారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని కూడా కేటీఆర్ గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో దారుణమైన నేరస్థులను కూడా కొన్ని గంటల్లో పట్టుకున్న పోలీస్ యంత్రాంగం, ఈరోజు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతల మేరకు పనిచేస్తుందని, శాంతిభద్రతల రక్షణలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ముఖ్యమంత్రి చేతగానితనం వలనే రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లాయన్నారు. ఇంతటి దారుణమైన అరాచక పాలనకు త్వరలోనే ముగింపు లభిస్తుందని, రానున్న రెండు సంవత్సరాల్లోనే కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, తిరిగి రాష్ట్రంలో శాంతిభద్రతలను కట్టుదిట్టం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పోలీసులు ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకొని పనిచేయడం మానేయాలని, తమ ప్రాథమిక బాధ్యత శాంతిభద్రతల పైన దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు. ఒకవేళ పోలీస్ అధికారులు తమ పద్ధతి, తీరును మార్చుకోకుంటే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.బండి సంజయ్ పైన విమర్శలు కురిపించిన కెటిఅర్‌కరీంనగర్ లాంటి పట్టణం నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న చోట పట్టపగలు తుపాకులు చేతపట్టి దోపిడీ చేసే స్థాయిలో పరిస్థితులు దిగజారాయంటే ప్రజలు ఎలా బతకాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా కరీంనగర్ ప్రజలు మేల్కొని జాగ్రుకులై ఉండాలన్నారు.మొన్ననే భారీగా డబ్బులు కుమ్మరించి మున్సిపల్ ఎన్నికల్లో నామమాత్రపు మెజారిటీతో బయటపడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారన్నారు. ఆయనకు శవాలు, శివాలు తప్ప తెలిసింది ఏమీ లేదన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించాలి కానీ, ఇప్పటిదాకా రేవంత్ రెడ్డిని ఒక్క మాట కూడా అనలేదని, ఎందుకు రేవంత్ రెడ్డికి బండి సంజయ్ అంతగా భయపడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డితో చేస్తున్న పైరవీల భూముల విషయంలో ఏమైనా ఇబ్బంది కలుగుతుందని బండి సంజయ్ అనుకుంటున్నారా అన్నారు. రేవంత్ రెడ్డితో కలిసి బండి సంజయ్ చేస్తున్న కార్యక్రమాలు

# వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటివరకు14.80 లక్షల మెట్రిక్ టన్నుల పై చిలుకు కొనుగోళ్లు
- కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు
- రైతుల ఖాతాలో 2001.96 కోట్లు జమ
- కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి
- వర్షాలు సంభవిస్తున్నాయి అప్రమత్తంగా ఉండండి
- అకాల వర్షాలతో రైతాంగం ఇబ్బందులు పడొద్దు
- తడిసిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలింపు
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

అకాల వర్షాలు సంభవిస్తున్నందున ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు ఎదురుకోకుండా చూడాలని అందుకు అన్ని వైపులా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.సోమవారం మధ్యాహ్నం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లాల ఇంచార్జ్ మంత్రులు ,కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులతో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి లతో కలసి అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,రవాణా శాఖా కమిషనర్ కె.ఇలంభర్తీ,కార్మిక ,ఉపాధి మరియు విపత్తు నిర్వహణ శాఖా కార్యదర్శి హరిచందన తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో పెరిగిన ధాన్యం ఉత్పత్తికి అనుగుణంగా కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభించామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు కోటి 84 లక్షల మంది రైతుల నుండి 14.80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు.అంతే గాకుండా కొనుగోలు చేసిన ధాన్యానికి గాను ఇప్పటి వరకు రైతుల ఖాతాలో 2001.96 కోట్లు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కొనుగోలు కేంద్రానికి భారీ ఎత్తున ధాన్యం తరలి రానున్నందున కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అనుసరించాల్సిన పద్దతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలో ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం వస్తున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అయితే రాత్రి పడిన అకాల వర్షాలతో సూర్యాపేట,ఖమ్మం, మహబూబాబాద్ వంటి జిల్లాలో 299 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయినట్లు ప్రభుత్వ దృష్టికి సమాచారం వచ్చిందన్నారు.తడిసిన బియ్యాన్ని తక్షణమే బియ్యం మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.రాబోయే 3-4 రోజులు అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉందంటూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేసిన సూచనను అధికారులు తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.అకాల వర్షాల ప్రభావం రైతుల మీద చూపకుండా వాతావరణ పరిస్థితులకనుగుణంగా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లను వినియోగించేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.అకాల వర్షాలు సంభవించినప్పుడు ఆ ప్రభావం కొనుగోళ్ల పై చూపకుండా రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.వాతావరణ పరిస్థితుల కనుగుణంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు

# రైతు సంతోషంగా ఉంటేనే అందరూ సంతోషంగా ఉంటారు...

- మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలి...
- ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి...
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- రైతు వారం కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం,కనుకుల గ్రామంలో సోమవారం జరిగిన రైతు వేదిక స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు...

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...

ఎప్పటికీ ఒక్కటే పంట వేయడం కాకుండా లాభదాయకమైన పంటల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆయిల్ ఫామ్, పప్పు దినుసులు, వాణిజ్య పంటల పట్ల దృష్టి సారించాలన్నారు. రైతు సమస్యల పరిష్కారం పట్ల, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే ప్రజలంతా సంతోషంగా ఉంటారని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.

## మీ విజ్జన్న భరోసా పథకం

రైతు భరోసా, రైతు భీమా మాదిరిగా ఎంతో శ్రమకోర్చి పెద్దపల్లి నియోజకవర్గంలో కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు చేస్తూ రైతులకు మీ విజ్జన్న భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే గారు అన్నారు. అటువైపు రైస్ మిల్లర్లను, ఇటు అధికార యంత్రంగాన్ని ఒప్పించి సమన్వయం చేస్తూ అహోరాత్రులు కష్టపడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్న ఏకైక నియోజకవర్గం పెద్దపల్లి నియోజకవర్గమని విజయ రమణారావు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం విషయంలో.. వారి సంక్షేమం విషయంలో.. వారికి ఆపద సమయంలో ముందుండేది తానేనని అన్నారు. కొనుగోలు సెంటర్లలో ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులు ఈ విషయంలోనూ ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని చెప్పారు.

రైతులను దోచుకున్న బీఆర్ఎస్

గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పెద్దల అండదండలతో రైతులను కటింగ్ గల పేరిట దోచుకు తిన్నారని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రభుత్వ అధికారులు,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు...

# .ఆన్‌లైన్ వేధింపుల అడ్డుకట్టకు 'డిజిటల్ హుందాతనం' అవసరం: డిజి, ఉమెన్ సేఫ్టీవింగ్ చారు సిన్హా

డిజిటల్ మాధ్యమాల్లో మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా తెలంగాణ మహిళా భద్రతా విభాగం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'స్టాండ్ విత్ హర్' ప్రచారంలో భాగంగా సోమవారం లక్డీకాపూల్‌లోని డిజి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో "డిజిటల్ హుందాతనం – గౌరవం " అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భద్రతా విభాగం డిజి చారు సిన్హా మాట్లాడుతూ.. అంతర్జాల వినియోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ముఖ్యంగా ఎదుటివారి ఏకాంతాన్ని, అంగీకారాన్ని గౌరవించడమే డిజిటల్ హుందాతనమని పేర్కొన్నారు. డిజిటల్ వేదికలపై మనం చేసే పోస్ట్‌లు లేదా సమాచార మార్పిడి ఇతరుల మనోభావాలను ఎలా దెబ్బతీస్తాయో అర్థం చేసుకోవడమే డిజిటల్ సానుభూతి అని ఆమె వివరించారు. సైబర్ స్టాకింగ్, ట్రోలింగ్, బల్లీయింగ్, డాక్సింగ్ వంటి వేధింపుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను దుర్వినియోగం చేయకుండా సానుకూల వాతావరణాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ వేధింపులపై మౌనంగా ఉండటం నేరస్తులను మరింత ప్రోత్సహించినట్లేనని, బాధితులకు మద్దతుగా నిలిచి వేధింపులను అడ్డుకోవడంలో సమిష్టి బాధ్యత అవసరమని ఆమె స్పష్టం చేశారు. వేధింపులకు గురైతే వెనుకాడకుండా సైబర్ క్రైమ్ పోర్టల్స్ లేదా పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండేందుకు చట్టపరమైన నిబంధనలు అందుబాటులో ఉన్నాయని డిజి భరోసా ఇచ్చారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, సైబర్ భద్రత మరియు చట్టపరమైన అంశాలపై విద్యార్థులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానమిచ్చారు. యువతలో డిజిటల్ భద్రత పట్ల అవగాహన పెంచేందుకు తమ విభాగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 99 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 75 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 14 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 188. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మంత్రులు, జడ్జీల పేర్లతో ఐపీఎల్ టికెట్ల దందా!

### ప్రముఖుల సంతకాలు ఫోర్జరీ.. ఉప్పల్‌లో కేటుగాళ్ల ముఠా అరెస్ట్

ఐపీఎల్ క్రేజ్‌ను పెట్టుబడిగా మార్చుకొని సులభంగా డబ్బు సంపాదించాలనుకున్న ఒక ముఠా గుట్టును ఉప్పల్ పోలీసులు రట్టు చేశారు. సామాన్య ప్రజలను బురిడీ కొట్టించడం మాత్రమే కాకుండా, ఏకంగా దేశంలోని అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల పేర్లను వాడుకొని అధికారులను మోసగించిన తీరు విస్తుగొలుపుతోంది.వివరాల్లోకి వెళ్తే..మే 3వ తేదీన ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు, స్టేడియం పార్కింగ్ వద్ద టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఉప్పల్ ఎస్.ఐ. ఏ. మాధవరెడ్డి బృందం అక్కడ అనుమానాస్పదంగా ఉన్న ఒక మహీంద్రా థార్ వాహనాన్ని (ూా-40దీదీ-6768) తనిఖీ చేసింది. పోలీసుల విచారణలో నిందితులు చేసిన నేరం వెలుగులోకి వచ్చింది.

అత్యున్నత స్థాయి ఫోర్జరీ:

కేవలం బ్లాక్‌లో టికెట్లు అమ్మడం మాత్రమే కాకుండా, ఈ ముఠా పెద్ద స్కెచ్ వేసింది. గూగుల్ నుండి గౌరవనీయులైన జడ్జీలు, మంత్రులు మరియు గవర్నర్ల

అధికారిక లెటర్ హెడ్‌లను డౌన్‌లోడ్ చేసేవారు. వాటిపై ప్రముఖుల సంతకాలను ఫోర్జరీ చేసి, హైదరాబాద్, తమిళనాడు మరియు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లకు సమర్పించేవారు. అలా వీవీఐపీల కోటాలో ఖరీదైన 'కాంప్లిమెంటరీ' టికెట్లను పొంది, ఆ తర్వాత వాటిని అవసరమున్న వారికి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.ముగ్గురి అరెస్ట్ – ముగ్గురు పరారీ:ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న గట్టమనేని అశోక్, కంకనాల దినేష్ మరియు సింగమనేని వేణుమాధవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా, మిగిలిన ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు. వీరంతా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పల్కూరు గ్రామానికి చెందిన వారు. కాగా, చెన్నైకి చెందిన ఆశిష్, సెంథిల్ మరియు తాన్సిల్ అనే ముగ్గురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న వస్తువులు: రూ. 1,10,000 విలువైన ఐపీఎల్ టికెట్లు (తలా రూ. 22 వేల విలువ గల 5 టికెట్లు). మహీంద్రా థార్ వాహనం. 5 మొబైల్ ఫోన్లు మరియు 5 ఫోర్జరీ చేసిన లెటర్ హెడ్‌లు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపిఎస్ పర్యవేక్షణలో, ఉప్పల్ జోన్ డిసిపి సురేష్ కుమార్ మరియు ఇతర ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఉప్పల్ పోలీసులు మరియు ఎస్.ఓ.టి బృందం ఈ కేటుగాళ్లను పట్టుకున్నారు. నిందితులను సోమవారం నాడు కోర్టులో హాజరుపరిచారు.

## మే 6న మెగా జాబ్ మేళా నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**100 కంపెనీలు పాల్గొననున్న జాబ్ మేళా**

**వేదిక వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, మే-04: జన తెలంగాణ

మే 6న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కోసం అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం డీసీపీ రామ్ రెడ్డి తో కలిసి జాబ్ మేళా వేదికగా ఏర్పాటు చేసిన వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మే 6న జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 100 కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో యువత హాజరు కానున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.వేదిక వద్ద సరిపడా కుర్చీలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల నమోదు కోసం అవసరమైన రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, తగిన సంఖ్యలో కంప్యూటర్ వ్యవస్థలను వేగవంతమైన ఇంటర్నెట్, వైఫై , సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్స్ ,అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్, డి వై ఎస్ ఓ సురేష్, ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ఎన్ డి ఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**పేదల పక్షపాతి, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు**

**54 మందికి రూ.20.67 లక్షల సి ఎమ్ ఆర్ ఎఫ్ సహాయం**

**సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**






పులివెందుల కదిలించే వార్త మే 4ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల ప్రాణదాతగా మారుతోందని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఉద్ఘాటించారు.ఈ క్రమంలో 54 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.20,67,595/- విలువ గల చెక్కులను సోమవారం ఉదయం వారి ఇంటి నందు లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ఎన్ డి ఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చికిత్స కోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులుకి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్, మల్లెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గురుకుల సిబ్బంది:

**టీచర్ సుభాన్ బీ కుటుంబానికి రూ. 1.30 లక్షల విరాళం**

**పిల్లల చదువుకు ఎమ్మెల్సీ హామీ**





పులివెందుల కదిలించే వార్త మే 4

అకాల మరణం చెందిన ఇపట్ల గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు సుభాన్ బీ కుటుంబానికి తోటి సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు.

ఆమె ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల సిబ్బంది సేకరించిన రూ. 1,30,000 ఆర్థిక సాయాన్ని సోమవారం పులివెందులలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఇపట్ల గురుకుల పాఠశాలలో పార్ట్ టైమ్ టీజీటీ (సైన్స్) టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న సుభాన్ బీ ఇటీవల అకాల మరణం చెందారు. ఆమె మృతితో నిరుపేద కుటుంబం విచారంలో మునిగిపోగా, తోటి ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా స్పందించి ఈ నగదును సేకరించారు.

### పిల్లల చదువుకు ఎమ్మెల్సీ హామీ

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తోటి ఉద్యోగిని కుటుంబానికి అండగా నిలిచిన గురుకుల సిబ్బందిని అభినందించారు. సుభాన్ బీ ఇద్దరు ఆడపిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గురు రత్నం, అమరనాథ్ రెడ్డి, నాగేంద్ర, ఆదినారాయణ రెడ్డి, ప్రవీణ్ కుమార్, తిరుపాల్, ఉత్తయ్య, లక్ష్మి, గిరిజా కుమారి, కుర్షద్, సుబ్బారెడ్డి, బాలయ్య, రాజు మరియు గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువులు,విత్తనాలు - పురుగు మందులు డీలర్స్ తో సమీక్ష సమావేశం.

**రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలు- పురుగు మందులు అందుబాటులో ఉంచండి.**

**వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.**



పులివెందుల కదిలించే వార్త మే 4

మినీ సచివాలయంలోని వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో సోమవారం పులివెందుల మండలంలోని ఎరువులు ,విత్తనాలు మరియు పురుగుమందుల దుకాణదారులతో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులకు కొరత లేకుండా సరఫరా చేయాలని డీలర్లను ఉద్దేశించి తెలిపారు అదే విధంగా ఎరువుల దుకాణదారులు రైతులకు సరఫరా చేసే ఎరువులను బయోమెట్రిక్ విధానం ద్వారా ఈ పాస్ మిషన్ ద్వారా సరఫరా చేయాలని సంబంధిత రిజిస్టర్లు ,రికార్డులు ఎప్పటికప్పుడు సంబంధిత వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వం కేటాయించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆయన తెలిపారు పులివెందుల వ్యవసాయ డివిజన్ వ్యాప్తంగా సుమారు 500 మెట్రిక్ టన్నులు యూరియా మరియు 600 మెట్రిక్ టన్నులు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు అవసరమైన సమయంలో సరఫరా చేయాలని ఆయన డీలర్లను ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా రూల్స్ అతిక్రమించిన దుకాణదారుల పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు పులివెందుల మండలంలోని ఎరువుల ,విత్తనాలు మరియు పురుగు మందుల దుకాణదారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రెండు రోజులు శిక్షణ కార్యక్రమం.

**వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.**






పులివెందుల కదిలించే వార్త మే 4

ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించే దిశగా పులివెందుల వ్యవసాయ డివిజన్ లోని ఐదు మండలాలలో సోమవారం మరియు మంగళవారం రెండు రోజులపాటు రైతు సేవ కేంద్రం సిబ్బందికి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో సాగుచేసిన వివిధ రకాల పంటలను పిఎండిఎస్ విధానం ద్వారా సాగుచేసిన పంటలను పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ఖరీఫ్ సీజన్ మొదలయ్యే ముందస్తుగా ప్రకృతి వ్యవసాయం ద్వారా అరటి ,బత్తాయి మరియు వివిధ పంటలలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులను చైతన్య పరిచే దిశగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ముఖ్యముగా ద్రవ జీవామృతం, ఘన జీవామృతము మరియు పిఎండిఎస్ అదేవిధంగా 5 అంతస్తుల నమూనా ,అదేవిధంగా ప్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ పద్ధతిలో నవధాన్యాలను విత్తన గుళికలుగా చేసి ఖాళీ భూమిలో విత్తనం చల్లడం ద్వారా నిస్సారంగా తయారైన భూములను సారవంతంగా తయారు చేసే విధానానికి రైతులలో అవగాహన కల్పిస్తూ రానున్న కాలంలో ప్రకృతి వ్యవసాయమే శరణ్యమని ఈ విధానం ద్వారా రైతులకు అధిక దిగుబడి సాధించే ఆచరణ పద్ధతులను రైతులకు తెలియజేసి ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు ప్రోత్సహించాలని సిబ్బందిని ఉద్దేశించి సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత మరియు రైతు సేవ కేంద్రాల సిబ్బంది ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పార్ట్ టైం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి

పులివెందుల కదిలించే వార్త మే 04:

సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పులివెందులలోని ఎమ్మెల్సీ నివాసంలో భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఉపాధ్యాయులు తమ వినతిపత్రంలో ప్రధానంగా ?ఉద్యోగ భద్రత ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న పార్ట్ టైం టీచర్లకు తగిన ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి నెలా జాప్యం లేకుండా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని,విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ఎలాంటి ఆలస్యం లేకుండా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.పాఠశాలల్లో ఎదుర్కొంటున్న ఇతర మౌలిక మరియు వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారులతో చర్చించాలని తెలిపారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్పందిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గురు రత్నం, అమరనాథ్ రెడ్డి, నాగేంద్ర,ఆదినారాయణ రెడ్డి, ప్రవీణ్ కుమార్,తిరుపాల్, ఉత్తయ్య,లక్ష్మి, గిరిజా కుమారి, కుర్షద్,సుబ్బారెడ్డి,బాలయ్య, రాజు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## ప్రకృతి వ్యవసాయంపై ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా రైతులకు శిక్షణ

**ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత**

**మండల వ్యవసాయ అధికారి ఎ.రామాంజుల రెడ్డి**

సింహాద్రిపురం కదిలించే వార్త మే 04:

సింహాద్రిపురం మండలంలోని గురజాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అంశాలపై మరియు ఎల్-నినో ప్రభావంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతు సేవా కేంద్రం సిబ్బందికి,ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. సోమవారం జరిగిన మొదటి రోజు శిక్షణలో వ్యవసాయ అధికారులు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎ.రామాంజుల రెడ్డి మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు.కాబట్టి రైతులు అధిక నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా తక్కువ నీటితో సాగయ్యే జొన్న, ఆముదం,కంది వంటి పంటలను సాగు చేయాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను వివరించారు.ముఖ్యంగా ఏ.టి.ఎం (ఎనీ టైం మనీ ) మరియు పి.ఎం.డి.ఎస్ నమూనాల ద్వారా మెరుగైన ఫలితాలు ఎలా సాధించవచ్చో సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.రామాంజుల రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.



## నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

పులివెందుల కదిలించే వార్త మే 4

పులివెందుల పట్టణం లోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి కి రామతులశమ్మ ఆసుపత్రి నందు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దృశ్యాలువాతో ఘనంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు సత్కరించారు. ఈ సందర్భంగా స్నేహమృత రాజు మాట్లాడుతూ డాక్టర్ రవీంద్రారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసభ్యులు సురేష్, రాఘవేంద్ర రెడ్డి, రాజు, చాంద్ బాషా తదితరులు.

## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త మే 4



పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కథనాలు రాస్తే దాడులా..?

### పాత్రికేయుడిపై దాడి తీవ్ర దారుణం

### ఒక దళిత పాత్రికేయుడిపై ఈ విధంగా హింసకు పాల్పడడం అత్యంత ఖండనీయము

### దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



పులివెందుల కదిలించే వార్త మే 4

అవినీతి, అక్రమాలపై వార్తా కథనాలు రాసినందుకు పాత్రికేయుడిపై దాడి చేయడం దారుణమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్తీవ్రంగా ఖండించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమనం దినపత్రికకు చెందిన పాత్రికేయుడు లక్ష్మీనారాయణపై అనంతపురంలోని శ్రీ గీతం జూనియర్ కళాశాల యాజమాన్యం తరఫున జరిగిన దాడి ఘటనపై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ఆగ్రహం వ్యక్తం చేశారు.గత రెండు రోజులుగా కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై కథనాలు ప్రచురించినందుకు, ఆ యాజమాన్యం అసహనం వ్యక్తం చేస్తూ గుండాలతో కలిసి శనివారం లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి విచక్షణ రహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు.ఈ ఘటనలో పాత్రికేయుడిని భయభ్రాంతులకు గురిచేసి, కాళ్లు మొక్కించుకున్న ఘటనలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.వార్త తప్పు అనిపిస్తే చట్టపరంగా స్పందించవచ్చని, కానీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులపై దాడి చేయడం పూర్తిగా నేరమని స్పష్టం చేశారు.ఒక దళిత పాత్రికేయుడిపై ఈ విధంగా హింసకు పాల్పడడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికి తీసే జర్నలిస్టులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు.ఈ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోలా ప్రసాద్ డిమాండ్ చేసింది.అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఈ ఘటనపై స్పందించి బాధ్యత వహించాలని కోరారు.ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు.

# మూగ జీవాల కోసం ముందుకొచ్చిన సేనాని.

### ఇటువంటి నాయకుడు మళ్ళీ పుట్టడు అంటున్న జనసేన నాయకులు.






వేంపల్లె కదిలించే వార్త మే 04

జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్ హరీష్ నేతృత్వంలో జనసేన నాయకులు గోసల ఆంజనేయులు మాట్లాడుతూ,మూగజీవాలకు ఓటు లేకపోవచ్చు కానీ,వాటికి ప్రాణాలు ఉంటాయి. వాటికి దాహం ఉంటుంది,అంటూ ముందుకు వచ్చిన నాయకుడు మన పవన్ కళ్యాణ్ అని కొనియాడారు.ఇలాంటి నాయకుడు మళ్ళీ పుట్టడు అంటూ జనసేన నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. తదనంతరం మాట్లాడుతూ మూగజీవాల రోదన విన్నాడు నేనున్నాను అంటూ,వాటి దాహార్తిని తీరుస్తున్నాడు. మనసు, మానవత్వం ఉన్న మగమహారాజు అనిపించుకుంటున్నాడు. మూగజీవాలు కూడా జివులే వాటి దాహార్తిని తీర్చేలా భూగర్భ జలాలు అడుగంటి పోయి వేసవి తాపంతో మూగజీవాలు అలమటించకూడదని దృఢ సంకల్పంతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 13500 నీటితోట్లను ఏర్పాటు చేసి మూగజీవాలకు దేవుడయ్యారు మన జనసేనాని పవన్ కళ్యాణ్ అని జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి,దేవ, శ్యామ్,ముక్తార్, ఇడుపులపాయ జయచంద్ర, థామస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సానికీ అరటి పంట నేలపాలు.

### కోతకు వచ్చే సమయంలో విరుచుకుపడ్డ గాలివాన.

### లక్షల్లో పంట నష్టం, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు.




వేంపల్లె కదిలించే వార్త మే 04

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ఆదివారం రాత్రి ఆకాలంగ వచ్చిన గాలివాన భీభత్సానికీ అరటి పంట పూర్తిగా నేలమట్టమైన ఘటన మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు కె.చంద్రమోహన్ రెడ్డి సాగుచేసిన మూడు ఎకరాల అరటి తోట పూర్తిగా ధ్వంసమైంది. సుమారు 800 చెట్లు నేలమట్టమయ్యాయి. పంట కోతకు వచ్చే సమయంలో అమ్ముకుంటే నాలుగు రాళ్లు వస్తాయని ఆశించిన తరుణంలో ఆకాల వర్షం రైతు ఆశలను అడియాశలు చేసింది. అప్పులు చేసి సాగు చేసిన పంట కళ్ల ముందే నాశనం కావడంతో రైతు చంద్రమోహన్ రెడ్డి కన్నీరు మున్నీరుగా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, తమకు తగిన నష్టపరిహారం అందించాలని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్కానింగ్ సెంటర్ల తనిఖీ

### లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు





పులివెందుల కదిలించే వార్త మే 4 వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజ్ ఆదేశాల మేరకు పులివెందులలో స్కానింగ్ సెంటర్లో హాస్పిటల్ తనిఖీలు నిర్వహించారు .కడప జిల్లా పరిధిలోని పులివెందుల డివిజన్ లో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజ్ ఆదేశాల మేరకు డిప్యూటీ డి యమ్ ఎఫ్ ఓ, ఖజా మోద్దీన్ మరియు డిప్యూటీ డెమో ప్రసన్నలత బాలాజీ నర్సింగ్ హోమ్ మరియు వరసిద్ధ వినాయక స్కాన్ సెంటర్లను ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి తగు సూచనలు చేస్తూ మిషన్స్ వద్ద బయట తప్పనిసరిగా ఐ ఈ సి డిస్ప్లే ఉంచాలని, బయట అందరికీ కనిపించేలాగా ప్రైస్ లిస్ట్ పెట్టాలని, ఎవరికైనా గర్భస్థ లింగ నిర్ధారణ చేసినట్లు తెలిస్తే సదరు స్కాన్ సెంటర్ ని ప్రభుత్వాన్ని నిబంధనలు ప్రకారం సీజ్ చేస్తామని, స్కానింగ్ సెంటర్స్ ప్రాంగణం లో సీసీటీవీ తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

### ఈనెల 25, 26 తేదీల్లో దేశవ్యాప్తంగా




తిరుపతి కదిలించే వార్త మే 4

తిరుపతిలో దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల సాధనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బీ.ఐ) క్లరికల్ ఉద్యోగులు సమ్మెకు వెళుతున్నట్లు ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎల్. చంద్రశేఖర్ తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గురించి చర్చించి సమ్మె కార్యాచరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశం తిరుపతి తిలక్ రోడ్డు బ్రాంచి ఎస్.బీ.ఐ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటివరకు ఆపేసిన మెసెంజర్, ఆర్మ్ గార్డుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. పెన్షన్ విధి విధానాల్లోని లోపాలను సవరించాలని కోరారు. పెన్షన్ లోకి ఆల్ పే కాంపొనెంట్స్ ను యాడ్ చేయాలన్నారు. 2019 నుంచి సర్కిల్ పరిధిలో బదిలీలు చేపట్టాలని కోరారు. ఔట్ సోర్సింగ్, క్రాస్ సెల్లింగ్ లో మిస్ సెల్లింగ్ తక్షణం నిలుపుదల చేయాలన్నారు. హెచ్ఆర్ఎంఎస్ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఫిజీషియన్ కన్సల్టేషన్ ఫీజులు, మెడికల్ ఫీజ్ రీఇంబర్స్ మెంట్ చార్జీలను ఇప్పటి ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. క్లరికల్ ఉద్యోగాలను పెంచాలన్నారు. ఈ సమావేశంలో రీజనల్ ఎస్.బీ.ఐ ఉద్యోగుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గిరిధర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ప్రసాద్, పలువురు ఫెడరేషన్ నాయకులు, సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు. వాళ్లందరికీ ఏజీ గిరిధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు రాష్ట్రాల్లో భా.జ.పా విజయంపై వేంపల్లెలో బీజేపీ నేతల హర్షం.



వేంపల్లె కదిలించే వార్త మే 04

మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో బిజెపి విజయం సాధించడంతో వేంపల్లె లోని భా.జా.పా నాయకులు సంబరాలు చేసుకున్నారు. వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుండడంతో మూడు రాష్ట్రాలైన పశ్చిమబెంగాల్, అస్సాం, ప్రజలు పట్టం కట్టడం హర్షనీయమన్నారు.భారతదేశాన్ని విశ్వ గురువుగా మోడీ చేస్తున్న కృషి అనితరమైంది. ఎన్ డి ఏ దేశ వ్యాప్తంగా చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే విజయానికి కారణమని ఆయన అన్నారు.మూడు సార్లు అధికారం లో ఉన్న మమతా బెనర్జీ ని అక్కడి ప్రజలు ఐకమత్యం తో ఉండి విజయాన్ని ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రా రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, జనసేన పులివెందుల ఇంచార్జి హరీష్, దాసరి రవిశంకర్,నాగ, దశరథ, విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు.

### వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలి.

### ఎస్ఐ తాయారు హుస్సేన్



వేంపల్లె కదిలించే వార్త మే 04

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్ఐ తయారు హుస్సేన్ తెలిపారు. సీఐ టి.నరసింహులు ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ , ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ తహర్ హుస్సేన్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అనాధ వృద్ధులకు అన్నదానం.

### జనసేన పార్టీ చక్రాయపేట మండల నాయకులు పట్టెం ఉదయ్.



వేంపల్లె కదిలించే వార్త మే 04

స్థానిక పట్టణంలోని మదర్ తేరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జనసేన పార్టీ చక్రాయపేట మండల నాయకులు పట్టం ఉదయ్ వెల్లడించారు. రాసినేని కృష్ణమూర్తి ఐదో వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టెం ఉదయ్ మాట్లాడుతూ తన తాత కృష్ణమూర్తి ఐదో వర్ధంతిని పురస్కరించుకొని ఆశ్రమంలోని అనాధ వృద్ధుల అన్నదాన కార్యక్రమం చేపట్టామన్నారు. అలాగే సమాజంలో ఉన్న నిస్సహాయకులకు తోడ్పాటు అందించేందుకు ప్రతి ఒక్కరు దోహదపడాలన్నారు.ఈ కార్యక్రమంలో వంశి, వెంకటఅభినయ్, గౌతమ్, చైతన్య, గోపీచంద్, జయవర్ధన్,మన్విత తదితరులు పాల్గొన్నారు.

### కేరళం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం హర్షనీయం.

### - తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 04కేరళం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధికారంలోకి రావడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు కేరళం ఎన్నికల ఫలితాలపై సంతోషం వ్యక్తం చేస్తూ కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారని ఈ నేపథ్యంలో కేరళం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు అదేవిధంగా కేంద్రంలో కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,ఇప్పటికే మూడు పర్యాయాలు మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలో ఉందని,వచ్చే ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటారని,బిజెపి ప్రభుత్వాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తారని ఆశాభావం తులసిరెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు,నామా వినయ్, వేమారాజ,ఐచర్ రమణ వేమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజెఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎంపిక

### 24 మందితో జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

### ప్రకటించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 4 మే

తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరమ్ (ఏపీజెఎఫ్) తిరుపతి జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మీటింగ్ హాల్ లో జరిగిన ఫోరం సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్, ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు లను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా, కమిటీ సమన్వయకర్తగా పీటర్ ప్రసాద్ ను నియమించారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రసాద్, ట్రెజరర్ గా బి. శ్రీనివాస ప్రసాద్, సెక్రెటరీగా గళ్ళా మహేష్ లను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా జి. దామోదరం, సోమశేఖర్, జి. రాజేష్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ లుగా వెంకటేష్, శ్రీనివాసులు, వెంకయ్య, వి. అశోక్ సాయి, హరి బాబు లను ప్రకటించారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా బి. ప్రకాష్, ఎ వెంకటాద్రి, కుశాల్, హరిబాబు, జి. చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆధునిక



శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మీడియా అందిపుచ్చుకోవాలన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు ఇప్పించడానికి, గృహ నిర్మాణం కోసం కృషి సాగిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ఫోరమ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సమాజ అభివృద్ధి కోసం తమ వంతు సేవ చేయాలన్నారు. అవసరమైతే మరింత మందికి కమిటీలో చోటు కల్పిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రత్యేకంగా అభినందించారు.

# తిరుపతిలో రాష్ట్ర ఎన్నికలు బీజేపీ సంబరాలు...

తిరుపతి కదిలించే వార్త 4 మే

తిరుపతి నియోజకవర్గంలోసోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగురవేయడంతో తిరుపతిలో ఆ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని శ్రీదేవి కాంప్లెక్స్ ముందర బీజేపీ నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో కార్యకర్తలు టపాకాయలు కాల్చి, ఒకరికి ఒకరు స్వీట్లు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు విశ్వాసం ఉంచుతున్నారని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రజలు బీజేపీ విధానాలకు ఇచ్చిన మద్దతుకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా పారదర్శక పరిపాలన, అవినీతి రహిత పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని అన్నారు. రాష్ట్రాల వారీగా వచ్చిన విజయాలు పార్టీకి మరింత బలం చేకూర్చాయని, భవిష్యత్తులో కూడా బీజేపీ దేశవ్యాప్తంగా తన ప్రాభవాన్ని విస్తరించుకుంటుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు బి చంద్ర రెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్ మస్తాన్, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం



యాదవ్, బిజెపి సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జయంత్ కుమార్, సుబ్బన్న, పురోహితుడు సురేష్ స్వామి, హేమంత్ రాయల్,డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, లక్ష్మి, పద్మావతి రంగస్థలి కార్యదర్శి కేవన్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై పాండురంగ స్వామి అలంకారంలో శ్రీ వేదనారాయణ స్వామి అనుగ్రహం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 4 మే

నగిరి నియోజవర్గంలోనాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై పాండురంగ స్వామి అలంకారంలో స్వామివారు భక్తులను అనుగ్రహించారు.వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారుకల్పవృక్షం కోరుకున్న వరాలను ప్రసాదించే దివ్య వృక్షంగా పరిగణించబడుతుంది. దాని నీడలో ఆశ్రయించిన వారికి శాంతి, సంతృప్తి కలుగుతాయని ఆధ్యాత్మిక భావన.ఈ వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ శ్రీనివాసులు, శ్రీ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# నగరపాలక సంస్థకు 36 వినతులు.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 4 మే

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 26మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా ఎస్. టి. వి. నగర్ తదితర ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయాలని, యూడీఎస్, రోడ్లు మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్ నందు ఆగిపోయిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, పి ఎస్ 4 హోటల్ వెనుక జరుగుతున్న అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని, నెహ్రూ నగర్ లోని మా ఇంటి ముందు చెత్త వేయడం వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, ఉపాధ్యాయ నగర్ వద్ద గాలి వానకు పడిపోయిన చెట్లు తొలగించాలని, నరసింహ తీర్థం రోడ్డులోని కర్మక్రియల భవనం మరమ్మతులు చేయించాలని, ఎమ్మార్ పల్లి తేజస్వి స్కూల్ వద్ద కాలువలు శుభ్రం చేయాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు,శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం....

### వర్షాలు, ఈదురుగాలులతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి ....

### డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి


కడప మే 4 కదిలించే వార్త

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.సోమవారం ఇందిరా భవన్ లో డిసిసి అధ్యక్షులు విజయజ్యోతి మీడియా సమావేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తుది లెక్కింపులో కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ (యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్) విజయం సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. . ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, భవిష్యత్ ఎన్నికల్లో ప్రజలకు మరింత చేరువ కావడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ఆమె అభినందనలు తెలిపారు.అలాగే గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల, లింగాల మండలాల రైతులు తీవ్రంగా నష్టపోయారని విజయజ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరమంతా కష్టపడి, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన అరటి పంట పూర్తిగా నేలమట్టమైందని, ఈ నష్టం నుండి రైతులు కోలుకోవడం చాలా కష్టమని తెలిపారు. పులివెందుల, లింగాల మండలాల్లో సుమారు 478 హెక్టార్లలో సాగు చేసిన అరటి తోటలు




ధ్వంసమయ్యాయని, సుమారు రూ.11 కోట్ల మేర పంట నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె, ఎర్రబల్లె, నల్లగుండువారిపల్లి, కొత్తపల్లి, మోట్నుతులపల్లి, వెంకటాపురం, వెలంవారిపల్లి తదితర గ్రామాల్లో అరటి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కడప నియోజకవర్గ సమన్వయకర్త బండి జకరయ్య, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్,యువజన కాంగ్రెస్ సమాచార హక్కు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటిలక్షుమయ్య,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ. కోటి విరాళం అజ్ఞాత భక్తుడి సేవాభావం



తిరుమల కదిలించే వార్త 4 మే

తిరుమలలోశ్రీవారి సేవలో భాగంగా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు రూ.1,00,10,116 విరాళం అందజేశారు.టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో విరాళం డిమాండ్ డ్రాఫ్ట్‌ను సోమవారం టిటిడి ఈవో ఎం. రవిచంద్రకు అందజేశారు.ఈ సందర్భంగా అజ్ఞాత భక్తుడి దాతృత్వాన్ని ఈవో అభినందిస్తూ, అన్నప్రసాద సేవకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## గంగమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జి కమిషనర్ శారదా దేవి




తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 4 మే

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, అధికారులతో కలసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే ఆయా విభాగాల అధికారులు విధులు కేటాయించామని అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని జాతర విజయవంతం చేయాలని తెలిపారు. ఇంచార్జ్ కమిషనర్ వెంట డి.ఎస్.పి భక్తవత్సలం, ఈవో జయకుమార్ , మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ , డి.ఈ లు రాజు, శిల్పా, ఏసిపి పార్వతిప్రియ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## ప్రభంజనంతో దూసుకుపోతున్న విజయ్

### ... రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్. కుంచం వెంకటసుబ్బారెడ్డి



కడప మే 4 కదిలించే వార్త టీవీకే పార్టీ అధినేత విజయ్ దళపతి తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికలలో విజయ డంక మోగిస్తున్న సందర్భంగా రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం. వెంకట సుబ్బారెడ్డి మా పార్టీ తరపున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తమిళనాడులో విజయ్ ఒంటరిగా పోటీ చేసి ప్రభంజనం సృష్టించి విజయడంక మోగిస్తున్నాడు. గతంలో సీనియర్ ఎన్టీఆర్ మాత్రమే ఇలాంటి గెలుపును పొందగలిగాడు.అలాగే జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి ఒంటరిగా వచ్చి ఆంధ్రప్రదేశ్లో విజయ్ కేతన ఎగరవేసి దేశ చరిత్రలోనే తను ఏమిటో నిరూపించుకున్నాడు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది. అలాంటి ఓటును ప్రజలు ఎవరికి వేయాలో నిర్ణయించుకుని వేస్తారే తప్ప మోసపూరితంగా విజయం పొందిన కూడా ప్రజలు దానిని హర్షించరు. ఆంధ్రప్రదేశ్లో ఇలాంటి మోసపూరితమైన విజయమే జరిగిందని దేశ ప్రజలందరూ గగ్గోలు పెడుతున్నారు. ఏది ఏమైనా గతంలో సీనియర్ ఎన్టీఆర్, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు తమిళనాడులో విజయ్ వీళ్లే నిజమైన హీరోలు ప్రజలకు ఆత్మబంధువులుగా నిలిచిపోతున్నారన్నారు అంతేకానీ ఇంతవరకు పార్టీ పెట్టకుండా ఒకరి పార్టీని వెన్నుపోటు ద్వారా లాక్కొని ఈ పార్టీ మాదే అని సంకలు గుద్దుకుంటూ మిగతా పార్టీలన్నీ కలుపుకొని విజయం సాధించామని పగటి కలలు కంటూ పందికొక్కుల మాదిరి బ్రతుకుతూ ప్రజల రక్తాన్ని త్రాగుతూ ప్రజలకు ఎలాంటి మేలు చేయకుండా ఉంటున్నా కూటమి ప్రభుత్వం ఏ రోజు ఏ మేలు చేయలేరు.ఈరోజు తమిళనాడు ఎన్నికలు చూసిన ఒకటే అర్థమవుతున్నది, మోసం దగా కుట్ర ద్వారా వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ రోజు ఒంటరిగా పోటీ చేసి గెలిచిన పాపాన పోలేదు. ఇలాంటి ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటువచ్చే ఎన్నికలలో ఎవరెవరు ఏ పార్టీ వాళ్ళు ఒంటరిగా పోటీ చేయండి అప్పుడు మీ తడాఖా ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారు. అంతే తప్ప దొంగగా ఈవీఎంలు మార్చి గెలిచామంటే ఎవరు ఒప్పుకోరు. దేవుడు కూడా క్షమించడు మొత్తంగా ఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కొంచెం వెంకటసుబ్బారెడ్డి తమిళనాడులో విజయ ప్రభంజనం సృష్టించిన విజయ్ కి మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

## రైతులకు ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్.. అకౌంట్లోకి రూ.6 వేలు.. దరఖాస్తు చేసోకండి..

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు పీఎం కిసాన్ అనే పథకాన్ని అమలు చేస్తోంది. ఈ స్కీమ్ ద్వారా ప్రతీ ఏడాది రూ.6 వేలు అందిస్తోంది. 5 ఎకరాల్లోపు పోలం ఉన్నవారు దీనిక అర్హులు. ఆన్‌లైన్‌లోనూ దీని కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం పీఎం కిసాన్ యోజన పథకాన్ని అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ పథకం గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. దీని ద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులు లబ్ది పొందుతున్నారు. ప్రతీ ఏడాది రూ.6 వేలను ఈ పథకం ద్వారా రైతులకు మోదీ ప్రభుత్వం అందిస్తోంది. వీటిని రూ.2 వేల చొప్పున మూడు విడతలుగా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రూ.2 వేల చొప్పున జమ చేస్తోంది. ప్రధాని మోదీ స్వయంగా బటన్ నొక్కి ఈ నగదును విడుదల చేస్న?న్నారు. ఇటీవల 22వ విడతను విడుదల చేయగా.. 23వ విడతను ఆగస్టులో విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. ఇప్పటివరకు రూ.4.25 లక్షల కోట్లు అందించారు. మీకు అర్హత ఉంటే పీఎం కిసాన్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? దీని ప్రాసెస్ ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం పీఎం కిసాన్ యోజన పథకాన్ని అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ పథకం గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. దీని ద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులు లబ్ది పొందుతున్నారు. ప్రతీ ఏడాది రూ.6 వేలను ఈ పథకం ద్వారా రైతులకు మోదీ ప్రభుత్వం అందిస్తోంది. వీటిని రూ.2 వేల చొప్పున మూడు విడతలుగా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రూ.2 వేల చొప్పున జమ చేస్తోంది. ప్రధాని మోదీ స్వయంగా బటన్ నొక్కి ఈ నగదును విడుదల చేస్న?న్నారు. ఇటీవల 22వ విడతను విడుదల చేయగా.. 23వ విడతను ఆగస్టులో విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. ఇప్పటివరకు రూ.4.25 లక్షల కోట్లు అందించారు. మీకు అర్హత ఉంటే పీఎం కిసాన్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? దీని ప్రాసెస్ ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం.

# కమల్ అమృత్ వాణి- 125 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం వ్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచు తుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సం బంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'


## గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

కొత్త వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. 11 ఏసీ 3 టైర్, 4 ఏసీ 2 టైర్, ఒకటి ఏసీ ఫస్ట్ క్లాస్ ఉంటాయి. ఇంటిగ్రేటెడ్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, విజువల్ డిస్‌ప్లే, కెమెరాలు, మాడ్యులర్ కిచెన్, నైట్ లైటింగ్ వంటి అత్యాధునిక కెమెరాలతో స్లీపర్ రైళ్లు త్వరలో పరుగులు తీయనున్నాయి. ఇక బయో వాక్యూమ్ టాయిలెట్లు, బేబీ కేర్, హాట్ వాటర్ షవర్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. ఇక రీడింగ్ లైట్స్, పవర్ ఛార్జింగ్ పాయింట్లు, ఆటోమేటిక్ డోరింగ్ సిస్టం, ఎమర్జెన్సీ కమ్యూనికేషన్, ప్రతీ కోచ్‌లో సీసీటీవీ కెమెరా, రిజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం వంటివి ఉండనున్నాయి.కొత్త వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. 11 ఏసీ 3 టైర్, 4 ఏసీ 2 టైర్, ఒకటి ఏసీ ఫస్ట్ క్లాస్ ఉంటాయి. ఇంటిగ్రేటెడ్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, విజువల్ డిస్‌ప్లే, కెమెరాలు, మాడ్యులర్ కిచెన్, నైట్ లైటింగ్ వంటి అత్యాధునిక కెమెరాలతో స్లీపర్ రైళ్లు త్వరలో పరుగులు తీయనున్నాయి. ఇక బయో వాక్యూమ్ టాయిలెట్లు, బేబీ కేర్, హాట్ వాటర్ షవర్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. ఇక రీడింగ్ లైట్స్, పవర్ ఛార్జింగ్ పాయింట్లు, ఆటోమేటిక్ డోరింగ్ సిస్టం, ఎమర్జెన్సీ కమ్యూనికేషన్, ప్రతీ కోచ్‌లో సీసీటీవీ కెమెరా, రిజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం వంటివి ఉండనున్నాయి.

## తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు. హై (20 ), మీడియం (17 ), లోసైండ్ (10 ) ఫిల్టర్లతో ఇవి అందుబాటు లో ఉన్నాయి.మెమ్బ్రేన్ ఫిల్టర్ టెక్నాలజీతో వీటిని తయారుచేశారు. ఈ టెక్నాలజీ వల్ల ట్రాఫిక్ లేదా ట్రావెలింగ్ సమయంలో ఎలాంటి డిస్టబెన్స్ లేకుండా వాయిస్ క్లియర్‌గా వినపడుతుంది.

# కార్గిల్ యుద్ధం భారతదేశ శక్తిని చాటింది

### దేశ సార్వభౌమత్వాన్ని కాపాడింది

### భారత దేశ పౌరుల్లో స్ఫూర్తిని నింపింది

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ల అమరవీరులకి నివాళులు అందించారు



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త మే 4

తిరుపతిలో కలెక్టర్ కార్యాలయంలో 1999వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధం భారతదేశ శక్తిని చాటిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. అదే సమయంలో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిందని, భారతీయ పౌరుల్లో స్ఫూర్తిని నింపిందని గుర్తు చేసుకున్నారు. కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, మరియు దేశంలోని అత్యంత విజయవంతమైన ఆపరేషన్ "సిందూర్" విజయవంతమైన నేపథ్యంలో లెఫ్టినెంట్ జనరల్ వెంకటేశ రెడ్డి ఆధ్వర్యంలో 21 మంది వెటరన్స్ బృందం "విజయ అమృత్ కలశ్" యాత్రను చేపట్టారు. ఈ యాత్ర సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్కు చేరుకుంది. ఈ బృందానికి సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు..విజయ అమృత్ కలశ్ యాత్రకు శ్రీకారం చుట్టిన లెఫ్టినెంట్ జనరల్ వెంకటేశ రెడ్డి దేశ సేవను అభినందించారు.

ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు వెటరన్స్ బృందంతో కలిసి కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించారు.అలాగే విజయ అమృత్ కలశాల పై పుష్పాలు సమర్పించి, అమరవీరులకు జోహార్లు అర్పించారు.

**చిత్తూరు పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ..**

"కార్గిల్ యుద్ధం జరిగిన సమయంలో తనకు సుమారు 38 నుంచి 40 ఏళ్లు ఉండేవని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ప్రతిరోజూ రేడియోలలో ,పత్రికల్లో యుద్ధ విశేషాలను చాలా ఆసక్తిగా వినేవాడిని, చదివేవాడిని. అప్పటి యుద్ధం ఇప్పటిలా క్షిపణులు లేదా వైమానిక దళంతో కాకుండా, ప్రధానంగా భూమి పై సైనికుల మధ్య సాగిందని చెప్పారు.ఆ సమయంలో మన సైన్యం అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొందనీ,. పాకిస్థాన్ సైనికులు ఎత్తైన కొండ ప్రాంతాల్లో ఉండటం వల్ల వారు సులభంగా మన పై బాంబులువేయగలిగేవారనీ.అయితే మన సైనికులు కింద నుండి పైకి వెళ్తూ, పైన ఏం జరుగుతుందో స్పష్టంగా తెలియకపోయినా ప్రాణాలకు తెగించి పోరాడి విజయం సాధించారనీ అలనాటి స్మృతులను గుర్తు చేశారు. ఆ యుద్ధంలో బోఫోర్స్ గన్స్ మనకు గొప్ప విజయాన్ని అందించాయన్నారు. యుద్ధం వల్ల ప్రాణనష్టం , ఆయుధాల నష్టం ఎక్కువగా జరిగినప్పటికీ, మన సైనికుల పట్టుదలతో భారతావనికి విజయం సాధించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారని తెలిపారు.సైన్యంలో ఉన్నవారికైనా లేదా రిటైర్డ్ సైనికులకైనా మనం తగిన గౌరవం ఇవ్వడం మన బాధ్యత అని తెలిపారు. సార్వభౌమత్వాన్ని కాపాడే సైనికులకు ఈ రోజుల్లో దక్కాల్సిన గౌరవం కొంత తగ్గుతోందని తాను భావిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనను మరియు గౌరవాన్ని పెంచుతాయనని అన్నారు.. ఈ యాత్ర జూలై 26, 2026 నాటికి విజయవంతంగా కార్గిల్ చేరుకోవాలని, ఇది దేశంలోని పౌరులందరిలో స్ఫూర్తిని నింపాలని తాను కోరుకుంటున్నానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. విజయ్ అమృత్ కలాష్ యాత్రలో భాగమైనందుకు తనకు చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉందన్నారు. కార్గిల్ యుద్ధం జరిగినప్పుడు తాను నాలుగో తరగతి చదువుతున్నానని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో దేశం మొత్తం ఏకతాటిపైకి రావడం తనకు ఇప్పటికీ గుర్తుందని, కేవలం సాయుధ దళాలే కాకుండా, భారతదేశంలోని ప్రతి పౌరుడు అమరవీరులకు అండగా నిలిచి దేశభక్తిని చాటుకున్నారని చెప్పారు. కార్గిల్ యుద్ధం భారత సైన్యం పరాక్రమానికి, శక్తికి నిదర్శనంగా నిలిచిందన్నారు. యుద్ధం ప్రారంభంలో కొన్ని సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, ఇది మన దేశానికి, సైన్యానికి లభించిన గొప్ప విజయమని కలెక్టర్ కొనియాడారు. ఆ యుద్ధానికి గుర్తుగా..రిటైర్డ్ ఆర్మీ వెటరన్స్ బృందం ఓ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.విజయ అమృత్ కలశ్" యాత్రను శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో కలిసి ప్రారంభించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిగేడియర్ శివ శంకర్ సార్, కల్నల్ బి.యు. హరి, మేజర్ రఘురామ్ రెడ్డి , కెప్టెన్ ఎస్.సి. భండారి మరియు యుద్ధంలో పాల్గొన్న ఇతర సభ్యులు, రిటైర్డ్ ఆర్మీ వెటరన్స్ బృందం ఉన్నారు.

# ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించిన అమర వీరుడు, "మైసూర్ పులి" టిప్పు సుల్తాన్

### శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని పునరుద్ధరించారు మతసామ్యవాది టిప్పు సుల్తాన్

### చరిత్ర తెలియని వ్యక్తులు టిప్పు సుల్తాన్ పై అనుచిత వాక్యాలు చేయడం తగదు.

### టిప్పు సుల్తాన్ వర్ధంతి సభలో అహమ్మద్ బాబు బాయ్.





కడప మే 4 కదిలించే వార్త ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించిన అమర వీరుడు, "మైసూర్ పులి" గా విఖ్యాతుడు టిపూ సుల్తాన్ 1799 మే నాలుగున అమరుడయ్యాడు.ఈ రోజు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడానికి, ఆయన ధైర్యాన్ని స్మరించడానికి ముఖ్యమైన రోజు అని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ భాష తెలియజేశారు సోమవారం టిప్పు సుల్తాన్ 227 వ వర్ధంతి సభ మక్బూల్ బాషా అధ్యక్షతన ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎన్ ఆర్ జేఏసీ కన్వీనర్ అహ్మద్ బాబు బాయ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, కొంతమంది స్వార్థపరులు టిప్పు సుల్తాన్ పై అనుచిత వాక్యాలు చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముస్లిం పోరాట యోధులకు ఏదో ఒక విధంగా మతం రంగు పూస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈరోజు టిప్పు సుల్తాన్ హిందూ వ్యతిరేకి అని హిందూ మహిళలపై బలత్కారాలు చేశాడని కడపలో ఆర్ఎస్ఎస్ సంస్థ నాయకులు ప్రచారం చేస్తున్నారని వీరికి టిప్పు సుల్తాన్ చరిత్ర తెలిసినట్టు లేదని ఆయన అన్నారు. టిప్పు సుల్తాన్ కడప నవాబు కు మనవడు అని అది కూడా తెలియని మూర్ఖులు ఈ విధంగా మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పు సుల్తాన్ మతపరమైన విధానాలు మరియు ఆయన చేసిన దానాల గురించి ఆయన పాలనలో హిందూ దేవాలయాలకు దానధర్మాలు చేయడం తో పాటు హిందూ దేవాలయాలకు పన్నును మినహాయించటం జరిగింది.ధ్వంసమైన ఆలయాలతో పాటు మరికొన్ని ఆలయాలను టిప్పు సుల్తాన్ అభివృద్ధి చేశారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు షాజహాన్ జిల్లా నాయకులు షరీఫ్ మౌలాలి ఆబిద్ ఇమ్రాన్ యునైటెడ్ ముస్లిం ఫారం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అష్రఫ్ అలీ ఖాన్ రషీద్ ఖాన్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..



వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# అబ్బాయిల్ని పెంచడం ఎలా?




అమ్మాయిల్ని మాత్రమే కాదు, అబ్బాయిల్ని కూడా ఆత్మ విశ్వాసంతో, స్వేచ్ఛగా పెంచడం సవాలుతో కూడిన వ్యవహారమే అంటారు ప్రముఖ నటి నందితా దాస్. పుట్టినప్పటి నుంచి ఎనిమిదేండ్లు వచ్చే వరకు తన కొడుకుతో అనుభవాలను క్రోడీకరిస్తూ 'రైజింగ్ స్టార్స్' అనే పుస్తకంలో ఓ వ్యాసం రాశారు నందిత. ఇందులో బాలీవుడ్ అమ్మలు పిల్లల్ని పెంచడంలో ఉన్న సవాళ్లను చర్చించారు. "దురదృష్టవశాత్తూ మన సామాజిక నిర్మాణమే లైంగిక వివక్షను ప్రోత్సహించేలా ఉంది. బొమ్మల దుకాణాల్లోకి వెళ్తే పాపలకు, బాబులకు వేర్వేరు సెక్షన్లు ఉంటాయి. ఏ కారణంతో అయినా అబ్బాయి ఏడిస్తే.. 'అమ్మాయిలా ఏంటా కన్నీళ్లు?' అని తిట్టేస్తారు. అమ్మాయి కాస్త నిర్లక్ష్యంగా కనిపిస్తే.. 'మగరాయుడిలా ఉండొద్దు' అని తలంటుతారు. దీనికి పరిష్కారంగా.. పిల్లలకు జెండర్ సెన్సిటివిటీని పరిచయం చేయాలి. అబ్బాయిలతోనూ ఇంటి పని చేయించాలి. దీనివల్ల అమ్మాయిల్ని గౌరవించడం అలవాటు అవుతుంది. పెద్దయ్యాక పనిలో జీవితభాగస్వామికి సాయపడతారు. అనుబంధాలు బలపడతాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే పిల్లల్లో

# 'కరకరలాడే బిస్కెట్లు' ఇక మీ సొంతం!



'మనం తినేవాటిలో అనేక పదార్థాలుంటాయి. అందులో మెత్తవైనా ఉండొచ్చు, గట్టివిగానూ ఉండొచ్చు. అయితే అప్పడాలు, బిస్కెట్లలో చాలామటుకు కరకరలాడే వాటినే ఇష్టపడుతుంటాం. బిస్కెట్లను తీసుకున్నట్లయితే వీటిలో కూడా చాలా రకాలుంటాయి. మనకు ఇష్టమైనటువంటి కొన్ని రకాల బిస్కెట్లలో ఈ కరకరలాడే బిస్కెట్లు తోడైతే ఆ రుచి, అనుభూతియే వేరు. మరెందుకు ఆలస్యం వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందాం!'

## కరకరలాడాలంటే..

బిస్కెట్లు మెత్తగా అవ్వకుండా కరకరలాడాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి! ప్లాస్టిక్, అల్యుమినియం డబ్బాలు, గాజు పాత్రల్లో బిస్కెట్లు, కుకీలను నిల్వచేయాలి. గాలి చొరబడకుండా పెడితే ఎక్కువరోజులపాటు క్రిస్పీగా ఉంటాయి. డబ్బాల్లో నిల్వచేసేటప్పుడు అడుగు భాగంలో రెండుమూడు వరుసల్లో టిష్యుపేపర్లు వేసి తరువాత బిస్కెట్లు పెట్టాలి. బిస్కెట్లపైన మరో రెండు వరుసల్లో టిష్యూపేపర్లు వేసి పైన బిస్కెట్లు పెట్టాలి. ఇలా నిండుగా పెట్టి గాలిచొరబడకుండా మూత పెట్టాలి. జిప్‌లాక్ పౌచ్‌లలో నిల్వచేస్తే కూడా కుకీలు తాజాగా ఉంటాయి. గాలి చొరబడని డబ్బాలు, జిప్‌లాక్ పౌచ్‌లను రిఫ్రిజిరేటర్‌లో పెడితే మరిన్ని రోజులు బిస్కెట్లు తాజాగా ఉంటాయి. అనుకోకుండా సరిగా నిల్వచేయనప్పుడు మెత్తబడిన కుకీలను అవెన్ లేదా ఎయిర్‌ఫ్రైయర్‌లో ఉంచి వేడిచేస్తే మళ్లీ క్రిస్పీగా మారతాయి, వీటిని కూడా నిల్వచేసుకోవచ్చు.



# టమాటాలు ఫ్రిజ్‌లో పెడుతున్నారా?

సాధారణంగా టమాటాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. ఫ్రిజ్‌లో పెడితే కనీసం ఓ వారం అయినా వాడుకోవచ్చు. అందులో అయితే కనీసం నాలుగురోజుల వరకు పాడవ్వకుండా కాపాడుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇలా ఫ్రిజ్‌లో పెట్టడం అస్సలు మంచిది కాదంటున్నారు శాస్త్రవేత్తలు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్రిజ్‌లో పెట్టొదని హెచ్చరిస్తున్నారు కూడా. ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఏం జరుగుతుందో దాని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో సవివరంగా వెల్లడించారు.

**ఎందుకు పెట్టకూడదంటే..**

ఫ్రిజ్‌లో పెడితే టమాటాలు ముందుగా వాటికుండే సహజసిద్ధమైన రుచిని కోల్పోతాయని చెబుతున్నారు పరిశోధకులు. 39 డిగ్రీల చల్లటి ఉష్ణోగ్రతలో ఉన్న టమాటాల్లో వాటికి సహజంగా ఉండే వాసన ఎలా కోల్పోతుంది పరిశోధనలో వెల్లడైంది. ఒకటి రెండు రోజులు ఫ్రిజ్‌లో ఉంటే పర్లేదు గానీ చాలా రోజులు ఫ్రిజ్‌లో ఉంటే మాత్రం టమాటకు ఉన్న సహజ లక్షణం కోల్పోతుందని చెప్పారు. అలాగే దాని డీఎన్ఏ మిథైల్ సంశ్లేషణలో మార్పులు వస్తాయని అన్నారు. మిథైలేషన్ అనేది మిథైల్ సమూహంగా పిలిచే అణువుల సమూహం. జీవి డీఎన్ఏకి అనుగుణంగా పనితీరును మార్చే ప్రక్రియ ఇది కీలకం. జన్యు వ్యక్తీకరణను నియంత్రించడంలో మిథైలేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సక్రమంగా లేకపోతే అసాధారణ వ్యాధుల వచ్చేందుకు దారితీస్తుంది. ఎప్పుడైతే సుదీర్ఘకాలం రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు ఉంచుతామో వాటి లోపల ఉన్న జెల్లీ విరిగిపోతుంది. దీని కారణంగా ఇది మృదువుగా మారుతుంది. ఒకరకంగా చెప్పాలంటే లోపలంతా జ్యూసీగా అయిపోతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం అంత మంచిది కాదు. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే ఫ్రిజ్‌లోని చల్లదనం కారణంగా టమాటాల్లో ఇథిలిన్ ఉత్పత్తిని నిలిచిపోతుంది.. దీంతో టమాటాలు రుచిని కోల్పోయి పుల్లగా మారిపోతాయి. అందువల్ల వాటిని ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిది. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే రిఫ్రిజిరేటర్‌లోని చల్లదనం ఈ ఇథిలీన్ ఉత్పత్తిని నిలిపేస్తుంది. ఇది టమోటాలు రుచిని కోల్పోవడానికి లేదా పుల్లగా మారడానికి కారణమవుతుంది. కాబట్టి టమోటాలు ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సుదీర్ఘకాలం ఫ్రిజ్‌లో ఉన్న టమాటాలు విషంతో సమానమని వాడకపోవడమే మంచిదని చెబుతున్నారు. కాగా, తాము ప్రస్తుతం చల్లదనంలో కూడా టమాటాలు రుచిని కోలపోకుండా ఉండేలా పలు



# కడిగిపారేద్దాం!



కూరగాయలు, పండ్లకు అంటిన పురుగు మందులను వదిలించేందుకు రకరకాల యంత్రాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. నిజానికి, నీటితోనే 90 శాతం శుభ్రత సాధ్యం.

కూరగాయలకు అంటిన రసాయనాలను శుభ్రం చేయడానికి ఓ చిట్కా ఉంది. ఒక గిన్నె నీటిలో నిమ్మరసం, సోడా, ఆపిల్ సిడార్ వెనెగర్ కలపాలి. ఆ ద్రవాన్ని కూరల మీద చల్లి ఐదారు నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే చాలా ప్రయోజనం ఉంటుంది. కూరగాయల పైన తొక్క తీసేయాలి అనుకున్నప్పుడు వాటిని కడగాల్సిన పన్లేదు అని చాలామంది అభిప్రాయం. తొక్క తీసేటప్పుడు వాటికి ఉన్న సూక్ష్మక్రిములు కూరగాయల మీద పరుచుకునే ప్రమాదం ఉంది. కాబట్టి తొక్క తీసేముందు కూడా కడగాల్సిందే. ఇంట్లో పెంచుకున్న, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయలపై పురుగుమందులు లేకపోవచ్చు. కానీ బ్యాక్టీరియా తిష్ఠవేసే ప్రమాదం లేకపోలేదు. వాటినీ శుభ్రం చేయాల్సిందే. చాలామంది కూరగాయల్ని ఇంటికి తెచ్చుకున్న వెంటనే శుభ్రం చేసి సంతృప్తి పడిపోతారు. కానీ వాడేలోపు%ా% వాటి మీద బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రతీ కూరగాయనూ వాడేముందు మళ్లీ కడగాలి. కూరగాయలో కొంతభాగం పాడైతే%ా% అంతవరకూ తుంచేసి వండుకోవడం మనకు అలవాటు. ఇదేమంత మంచి పద్ధతి కాదు. అలాంటివాటిని పారేయడమే మేలు. చాలామందికి పచ్చికూరగాయలు తినడం అలవాటు. శుభ్రంగా కడిగిన తర్వాత కూడా మిగిలిపోయే బ్యాక్టీరియాతో అసలుకే మోసం రావచ్చు. కాబట్టి డైటీషియన్‌ను సంప్రదించి ఏ పచ్చి కూరగాయల్ని ఎలా తినాలో తెలుసుకోవాలి. వాటినే ఆరగించాలి. నిజానికి కొన్నిటిని పచ్చిగా తినడం ఆరోగ్యకరం కాదని కూడా చెబుతారు.

# మేటి మహిళ.. టేలర్ స్విఫ్ట్



టైమ్ మ్యాగజైన్ ముఖచిత్రంగా కనిపించడమే ఓ జీవితకాల విజయం, అతిగొప్ప అనుభవం. అదనంగా 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా గుర్తిస్తే.. చెప్పేదేముంది? ఆ అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్. తన పన్నెండో ఏట అనుకోకుండా సంగీత ప్రపంచంలో అడుగుపెట్టిన టేలర్%ా% ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆమె గాత్రానికి లోకమంతా దాసోహమంది. అందుకు తాజా సాక్ష్యం.. టేలర్ ఈ ఏడాది మొదలుపెట్టిన 'ఎరాస్ టూర్'. ఈ యాత్రలో అడ్వాన్స్ టికెట్లే 100 మిలియన్ డాలర్లను సంపాదించి పెట్టాయి. టేలర్‌ను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా గుర్తిస్తూ రాసిన వ్యాసంలో టైమ్ పత్రిక 'తన చరిత్రను తానే లిఖించుకున్న అరుదైన వ్యక్తి టేలర్' అని కీర్తించింది. 'ఎరాస్ టూర్' సాధారణ కచేరీ కాదు. కొన్ని గంటల పాటు ప్రేక్షకులకు ఏకబిగిన ఆటపాటలను, వినోదాన్ని అందిస్తుంది. ఈ తరహా ప్రదర్శనను




# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది.  ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఖుఋఖుఱత్ట్రుఖు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే  ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

# 90 కాస్ట్యూమ్స్‌లో

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.



# వచ్చే నెలలో కొత్త హంగామా

ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు.

అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.






# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్  అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్  డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి  సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్విరాజ్ సుకుమారన్   వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్విరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని   నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710